



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 24 ఫిబ్రవరి 2025 3 పేజీలు

# సర్పంచ్ లేక.. గ్రామం ఆగమాగం






2లో

**సూర్య బిచ్కుంద**

సర్పంచుల పదవికాలం ముగియగానే ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి పనులు నిలిచిపోకుండా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఆశించినా గ్రామాలలో అభివృద్ధి మాత్రం కుంటు పడింది. మండల కేంద్రంలోని వార్డులలో ఎక్కడికక్కడ సమస్యలు దర్శనమిస్తున్నాయి.

- నెల రోజులుగా వార్డుల్లో తీవ్ర నీటి ఎద్దడి
- పడకేసిన పారిశుధ్యం
- ప్రత్యేక అధికారి వున్నా లేనట్టే..
- పాత బోర్ల సంగతేంటి?
- మిషన్ భగీరథతో తీరని కష్టాలు
- సెంటల్ లైటింగ్ పనులతో దుమ్ము ధూళిలో ప్రజలు అవస్థలు

### హైదరాబాద్ యూత్ డిక్లరేషన్

# హామీల అమలు ఎక్కడ

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాదు, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల సందర్భంగా నగరంలో ఓల్డ్ కలెక్టర్ మైదానం అమరవీరుల పార్క్ లో బిజెపి బలపరిచిన అభ్యర్థుల తరుపున అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనా రాయణ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఆత్మబలిధానం చేసుకుంటే వారి త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ను బొంద పెడితే అదే తోవలో పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి కూడ మేధావులు, విద్యావంతులు ఓటుతో తగిన బుద్ధి





చెప్పాలన్నారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలు ఎన్ని అమలు చేసారో ముఖ్యమంత్రి రేవంత్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలు, హామీలలో అమరవీరుల కుటుంబాలకు 25 వేలు , యువతకు ఏడాది కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 4వేల భృతి, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 15వేలు,18 సంవత్సరాలు నిండిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీ, విద్య భరోసా ఇవన్నీ ఉత్తుత్తి హామీలేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేక వారి పదవి కాలాన్ని పెంచి వారి నేత్తిమీద భారం (మిగతా 2లో)



# రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

## - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య మోర్తాడ్**

రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మోర్తాడ్ మండలం పరిధి శివారులో గల లలిత గార్డెన్ లో ఆదివారం బాల్కొండ నియోజకవర్గం స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. రిజర్వేషన్ల పరంగా అందరికీ సమన్యాయం చేస్తూ ఒక విప్లవాన్ని త్వరలో తీసుకురానున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచిన ఉట్నూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా చూడాలని కోరారు. ఇదిలా ఉండగా (మిగతా 2లో)

# ఎల్లమ్మకు బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎల్లమ్మ గుట్టలోని ఎల్లమ్మ ఆలయ దశమా వార్షికో త్సవం సందర్భంగా ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతర కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు (మిగతా 2లో)



# సర్పంచ్ లేక.. గ్రామం ఆగమాగం

**సూర్య బిచ్కుంద**

వేసవికాలం ప్రారంభం ముందే బిచ్కుంద మండల కేంద్రం లోని వార్డులలో తీవ్ర నీటి ఎద్దడి మొదలైంది. గత ప్రభుత్వం తాగు నీటికోసం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొని వచ్చి ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్లు ఇచ్చినా అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరు రాక వాటర్ ప్లాంట్ల నుండి తాగు నీటిని తెచ్చుకుంటున్నారు. కొన్ని వార్డులలో మోటర్లు రిపేర్ అయినా పట్టించుకునే నాధుడే లేడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త మోటార్లు రిపేర్ అయినా చోట పాత మోటార్లను వినియోగిం చాల్సి ఉండగా అధికారులు మాత్రం పాత మోటార్ల ఊసే ఎత్తటం లేదు. పంచాయతీ సెక్రటరీ ని పాత మోటార్ల గురించి అడగగా తనకు తెలియదు అని అనడం విడ్డురం .దాదాపుగా నెలరోజులుగా చెడిపోయిన మోటార్లను బాగు చెయ్యడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి కుంటు పడకుండా ఉండడానికి పంచాయతీ లకు ప్రత్యేక అధికారు లను నియమిస్తే ప్రత్యేక అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహారిస్తు న్నారు. సమస్యలపై దృష్టి సారించకపోవ డంతో ఒకవైపు తాగునీటి సమస్య మరోవైపు పారిశుధ్య సమస్యలు దర్శనమిస్తున్నాయి. దీంతో విసుగు చెందిన గ్రామస్తులు సర్పంచ్లు ఉన్నప్పుడే కాస్తయినా బాగుండేది... ప్రత్యేక అధికారుల పాలనలో అధికారులు ఉన్న లేనట్టే అని బహిరంగంగానే గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు నడుస్తుండడంతో రోడ్లపై తీవ్రమైన దుమ్ము ధూళితో ప్రజలు సతమతమవుతున్నారు. పలుమార్లు అధికారులకు గ్రామ ప్రజలు సమస్యను దృష్టికి తీసుకెళ్లిన వాళ్ళు ఇచ్చిన హామీలు మాత్రం మాటలకే పరిమితమయ్యాయి. దుమ్ము ధూళి లేవకుండా వాటర్ ట్యాంకర్లతో గ్రామపంచాయతీ సిబ్బంది రోడ్ల పైన నీటిని చల్లాల్సి ఉండగా అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల తూతూ మంత్రంగా రోడ్లపై నీళ్లు చల్లి చేతులు దులుపుకుంటున్నారు. ఒకవైపున సెంట్రల్ లైటింగ్ పనులు నత్త నడకనడుస్తుండడం, మరోవైపు ఈ దుమ్ము ధూళిలో ప్రయాణించడం వల్ల గ్రామస్తులు శ్వాస కోశ, ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు.





పంచాయతీ కీ వెళ్లి మా సమస్యలు ఎవ్వరికి చెప్పాలో అర్ధం కావటం లేదు. డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి.

**- సాగర్, బిచ్కుంద గ్రామస్తుడు**



సర్పంచ్ ఉంటే కనీసం మా బాధలు చెప్పుకునే ఆవకాశం ఉండేది. ప్రత్యేక అధికారి వుండి లేనట్టు గా నే వుంది

**- గోపి గంగాధర్ , బిచ్కుంద గ్రామస్తుడు**





## పట్టబద్రులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపాలి

**సూర్య- బిక్కనూర్**

ఈనెల 27వ తేదీన జరగన ఎన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతు తెలిపాలని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఇసన్నపల్లి గ్రామంలో పట్టభద్రుల ఇండ్ల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని, పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే న్యాయం జరుగు తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ అధ్యక్షుడు తిరుమల స్వామి, పార్టీ సీనియర్ నాయకుడు యాద గౌడ్ గ్రామానికి చెందిన పట్టబద్రులు ఉన్నారు

## కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**- టిపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ**

**సూర్యలింగంపేట్**



కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని టీపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్ పట్టభద్రుల ఇంటికి వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్య ఓటు నరేందర్ రెడ్డికే వేయాలని కోరారు.ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం మండలం కేంద్రంలోని పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హమిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే 55 వేలకు పైగా ఉద్యోగాలను యువకులకు అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మాజీ ఎంపిటిసి యాదుల్ తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వనం పక్కన స్మశాన వాటిక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు అధికారులతో మొర

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా దేవునిపల్లి ఆనంద్ విహార్ సమీపంలో స్మశాన వాటిక ఉంది. దానితో అక్కడ ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మళ్లీ ఇప్పుడు అక్కడ ఉన్న ప్రకృతి వనం పక్కకే. ఒక సంఘానికి చెందిన వాళ్లు స్థలాన్ని కొని బొందల గడ్డ గా మార్చడానికి. సమాచారం ఉన్నట్టు. ఆనంద్ విహార్ సిండికేట్. సభ్యులుతెలియజేశారు. ఫస్ట్ లో ఉన్న స్మశాన వాటికకే ఇబ్బందులు గురవుతున్నామని. మళ్లీ వెంచర్కు ఆనుకొని. బొందలగడ్డ నిర్మించినట్టయితే. ఇక్కడ కట్టుకున్న గృహాలు. ఓపెన్ ప్లాట్లు. ఎందుకు పనికి రాకుండా పోతాయని. ఎన్నో లక్షలు పెట్టి ఇక్కడ ఇల్లు కట్టుకున్నామని. ప్లాట్లుకూడా కొన్నామని ఒకవేళ అది బొందల గడ్డ గా మారినట్టయితే. తమూ చాలా నష్టపోతామని. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ప్రకృతి వనం పక్కకు. బొందలగడ్డకు పర్మిషన్ ఎలా వస్తుందని ఆనంద్ విహార్ సిండికేట్ సభ్యులు. ఇట్టి విషయాన్ని పై అధికారులకు. మున్సిపల్ అధికారులు గానీ కలెక్టర్ కానీ జోక్యం చేసుకొని. బొందల గడ్డ కు పర్మిషన్ ఇవ్వద్దని వేడుకుంటున్నామని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అక్కడ నివసిస్తున్న సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఇంద్రజాల దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో ఆదివారం రాత్రి అంతర్జాతీయ ఇంద్రజాల దినోత్సవం సందర్భంగా, మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన ఇంద్రజాలికుడు సంతోష్ ను, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోష్ చేసిన ఇంద్రజాల ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఆయన చేసే ఇంద్రజాల ప్రదర్శనలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రామదండు సభ్యులు రమేష్,శ్రీనివాస్, రవి,పరమేశ్,దాస్,అశోక్. స్వామి,చింటూ ఉన్నారు.



## హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ హామీల అమలు ఎక్కడ

(మొదటి పేజి తరువాయి)

మోపుతూ మరో పక్క నిరుద్యోగత పెంచిన బీఆర్ఎస్ తోవాలోనే కాంగ్రెస్ నడుస్తుం దన్నారు . 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి పోరాడి లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు పోయిన సందర్భన్ని గుర్తు చేసారు.మండలిలో నిరుద్యోగుల తరుపున, టీచర్ల సమస్యల తరుపున ప్రశ్నించే గొంతుకలు కావాలి కానీ గులాంగిరి చేసే గొంతుకలు కాదాన్నారు. నిరుద్యోగ యువత, టీచర్స్ పక్షాన పోరాడే బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డి కి, మల్క కొమురయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

(మొదటి పేజి తరువాయి)

బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వారి పరిపాలనలో నిరుద్యోగులను నిండా ముంచిందన్నారు. ఒకవైపు ఉద్యోగ నోటిఫికేషన్ వేస్తూ మరోవైపు కోర్టుల్లో కేసులు వేయించి నిర్వీర్యం చేసేవారన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 55 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సాహసం చేసి కులగణన ను చేపట్టిందన్నారు. బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిజిఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, తాహెర్ బిన్ హుందాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మకు బోనం ఎత్తిన - అర్బన్ ఎమ్మెల్యే

(మొదటి పేజి తరువాయి)

అతిపురాతనమైన ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు గత మూడు రోజులుగా పూజ, హెూమం, నైవేద్యం కార్యక్రమాలు భక్తులందరు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేల ఉందన్నారు. ఆది పరశక్తి ఎల్లమ్మ ఆశీస్సులతో ఇందూర్ నగర ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, కార్పొరేటర్ న్యాలం రాజు, బొబ్బిలి వేణుగోపాల్, రెంజర్ల నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదం - నిజామాబాద్ వాసి మృతి.

**సూర్య మోపాల్**



హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదం నిజామాబాద్ నగరానికి చెందిన ఓ యువకుడు మృతి చెందాడు. హైదరాబాద్ లోని గండి మైసమ్మ వద్ద కారు, లారీ ఢీ కొన్నాయి. ఈ ఘా టనలో కారు లో ఉన్న యువకుడు దుర్మరణం చెందాడు. మృతుడు కోట గల్లికి చెందిన యువకుడుగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాలిసి ఉంది.

## జోరందుకున్న బిజెపి ఎమ్మెల్సీ ప్రచారం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని బిజెపి ఎమ్మెల్సీ ప్రచారం జోరందుకుంది .ఆదివారం మండలంలోని ముస్తాపూర్, ఎల్లారం ,లింగంపల్లి, కొయ్యగుండు తాండ, సూరాయిపల్లి, ఐలాపూర్ గ్రామాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ులను బిజెపి నాయకులు కలిసి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి గెలిస్తే ఉద్యోగ అవకాశాలతో పాటు నిరుద్యోగ భృతి విషయమై ప్రభుత్వంతో పోరాటం చేసి నిరుద్యోగుల పక్షాన బిజెపి పార్టీ అభ్యర్థి నిలబడుతాడని పేర్కొన్నారు.ఉద్యోగస్తుల పక్షున ఇదివరకే పోరాటం చేసిన బండి సంజయ్ కేంద్రం మంత్రి జైలుకు వెళ్లిన విధానాన్ని ఓటర్లకు వివరించడం జరిగిందన్నారు.315 జీవగు విషయమై ఉద్యోగస్తుల కోసం బిజెపి పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ ఎమ్మెల్సీ ఇన్చార్జి మాసుల శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి కుమ్మరి శ్రీకాంత్,అడ్వకేట్ నారాయణ,ముస్తాపూర్ భూత్ అధ్యక్షులు గంగి ప్రభులింగం,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కానరాని ఫాగింగ్ .

**- టైఫాయిడ్ .మలేరియా జ్వరాలతో బాధపడుతు ఆస్పత్రి పాలవుతున్న ప్రజలు - ఆయా గ్రామ కార్యదర్శుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లో నీ ఆయా గ్రామాల్లో మరియు ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆయా వార్డుల్లో దోమల బెడద నివారణకు మున్సిపల్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టకపోవడంతో గ్రామా లలో ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు గ్రామాలలో నివసించే గ్రామస్తులు గ్రామ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎక్కడి మురికి అక్కడే ఉండడంతో దోమలు పెరిగి టైఫాయిడ్ మలేరియా జ్వరాలకు కారణం అవుతున్నాయని వాటి బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నామని అంటున్నారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో తూతూ మంత్రంగా ఫాగింగ్ మిషన్ ఎప్పుడో నెలకు ఒకసారి అలా తిప్పుతారు ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉండే పిల్లలు రోగాల బారిన పడుతున్నారని ఆయా పాఠశాలలో ఫాగింగ్ మిషన్ యంత్రాన్ని ఒక్కసారి కూడా తీసుకెళ్లకపోవడం తో విద్యా ర్థులు సైతం రోగాల భారీన పడి తమ సొంత ఊర్లకు వెళ్ళిపోతున్నారని పాఠశాల ఉపాధ్యా యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లో పల్లెల్లో విపరీతంగా దోమల పెరిగిపోవడంతో ఎక్కడ చూసినా జ్వరాలు విరోచనాలతో బాధపడుతున్నట్లు అంటున్నారు పల్లె ప్రగతిలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఫాగింగ్ మిషన్లు సరఫరా చేసింది. పంచాయతీ కార్యదంర్శులు నిర్లక్ష్యం మూలంగా ఫాగింగ్ మిషన్లు మూడు రోజుల ముచ్చటగా మారాయి. అని ఆయా గ్రామ ప్రజలు అంటున్నారు మండల ంలోని అన్ని గ్రామాలలో ఫాగింగ్ చేయక పోవడంతో దోమల బెడదతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి పట్టణ కేంద్రాల్లో దోమల బెడద లేకుండా గ్రామాల్లో ఫాగింగ్ మిషన్ తో స్ప్రే చేయాలని కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య కామారెడ్డి 22**



కామారెడ్డి మండలంలోని పోసానిపేట గ్రామంలో వెలిసిన శ్రీ రాజరాజేశ్వర గుడి గంటలు మహాశివరాత్రి రథోత్సవానికి రావాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీఎమ్మెల్యే జాజాల సురేందర్ ను ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు టంకరి రవి మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి టంకరి రాజేందర్ కమ్మరి బాలరాజు బండి శ్రీకాంత్ కోమటి నరేష్ బలగం లింగం తెడ్డు రాజు తదితరులు పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం రోజున ఆయన రాక సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఎసైని డీ కొట్టిన కారు స్వాధీనం.

**సూర్య మోపాల్**



నిజామాబాద్ నగరంలో అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎసై ఉదయకుమార్ ను డీ కొట్టిన ఘటనలో కారును పోలీసులు గుర్తించారు. సదరు వాహనాన్ని సీజ్ చేశారు. ఇటీవల నగరంలో డ్రాంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న సమయంలో బాబన్ సాబ్ పహాడ్ చెందిన ఇద్దరు యువకులు ఎసై ని డీ కొట్టి పరార్ అయ్యారు. సీసీ పుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టి కారును స్వాధీనం చేసుకున్నారు. కారు నడిపిన వ్యక్తితో పాటు మరో వ్యక్తి పరారి లో ఉన్నట్లు సమాచారం.

## జోరుగా కాంగ్రెస్ ఎమ్మెల్సీఅభ్యర్థి తరపున ప్రచారం

**సూర్య కామారెడ్డి**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తేదీ ఆదివారం రోజున దోమకొండ మండల కేంద్రంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపి ంచవలసిందిగా కోరడమైనది అలాగే ఓటు వేసే విధానాన్ని వివరిం చడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు రిటైర్డ్ టీచర్ పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి శేఖర్ సార్ గారు మాజీ సర్పంచ్ అంజలి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పూల బోయిన రమేష్ కో ఆప్షన్ సభ్యుడు షమీ కుర్ర బాపురెడ్డి శ్యామల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం రవాణా చేసిన డ్రైవర్ల పై కేసు నమోదు

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం తిమ్మాపూర్ రోడ్డు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని పోలీసు స్టేషన్ తరలించి ట్రాక్టర్ యొక్క యజమాని బండారు ప్రభాకర్ మరియు అతను డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు కమ్మర్ పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి తెలిపారు.

## శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమానికి సిద్ధం

- A.I.S.B **జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్..**

**సూర్య.బీర్కూర్**



విద్యార్థుల శాస్త్రీయ విద్యాకోసం ఎల్లపుడు ఉద్యమాలు చేస్తామని A.I.S.B ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులనూ విద్యార్థులు గమనించాలని,శాస్త్రీయ విద్యాను సక్రమంగా అందిచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కానీ సంక్షేమ హాస్టలల్లో కానీ కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పటించుకోవడం లేదని మరియు పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకూ విద్యను దూరం చేయాలనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలపై మా %ూ.×.ూ.దీ% ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఎల్లపుడు అలుపెరగని పోరాటాలు చేస్తుందని తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఊట్కూరి నరేందర్ రెడ్డి కి పెరుగుతున్న మద్దతు

**- అన్ని వర్గాలను ఏకం చేస్తున్నా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఎక్కడి పార్టీలు అక్కడ ఆత్మీయ సమ్మేళనాలు సమావేశాలు సభలు నిర్వహించుకుంటున్నాయి అందులో భాగంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘ సభ్యుల తోటి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశమై వారితో చర్చించడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులతో సమావేశం అయ్యారు పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారిని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని అంబేద్కర్ సంఘం నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గజ స్థంభం కోసం భూమి పూజ

**సూర్య.లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని ఉత్తర శబరిమల అయ్యప్ప మందిరం ముందు గజ స్థంభం ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ చేశారు.గజ స్తంభం దాత మండల కేంద్రానికి చెందిన మ్యాడం రవి అందజేశారు.ఉన్ని కృష్ణ నంబోద్రి,కామారెడ్డి అయ్యప్ప టెంపుల్ కన్నయ్య స్వాములు ప్రత్యేక పూజలు చేసారు.పూజా కార్యక్రమంలో సంగన్న గారి రవిగౌడ్, శ్రీకాంత్,చంద్రమౌళి,సిద్ధగౌడ్,బొల్లు ప్రసాద్,బొల్లు శ్రీధర్,నగేష్, లక్ష్మణ్ గౌడ్,శ్రావణ్ గౌడ్,రామారావు,గంగాధర్,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి స్నానాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి పెద్ద చెరువు వద్ద ఆదివారం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి స్నానాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు రామ్ రెడ్డి మాట్లాడుతూ యోగ, ఆయుర్వేదంలో మట్టి స్నానం అనేది ఒక ఒక థెరపీ అని, మట్టి స్నానం ఆచరించడం ద్వారా అనేక రకాల చర్మ రోగాలను నయం చేయడమే కాకుండా సహజ చర్మ సౌందర్యం పొందవచ్చన్నారు. అలాగే సోరియాసిస్, తెల్ల మచ్చలు లాంటివి దూరమవుతాయన్నారు మట్టి స్నానంలో సుమారు 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెట్టి గాడి అంజయ్య ,అంతిరెడ్డి,రఘు కుమార్,అనిల్ రెడ్డి,సిద్దా గౌడ్,ఎల్లయ్య,లక్ష్మీపతి యాదవ్,నరేష్,గంగారెడ్డి, గురుచరణ్ యోగ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన జాబ్ మేళ

**సూర్య బాల్కొండ**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ లో మహిళా నిరుద్యోగ యువతుల జాబ్ మేళా ఆదివారం రోజు ఘనంగా జరిగింది.హైదరాబాద్ లోని ఏస్. కే. ఏస్. ఏస్, కంపెనీ సౌజన్యం తో ప్రముఖ పారిశ్రా మిక వేత్త చిట్టాపూర్ గ్రామ వాసి వాలీబాల్ క్రీడా కారుడైన ఏనుగు దయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా నిరుద్యోగులకు జాబ్ మేళ ఆదివారం వసంత ఫంక్షన్ హాల్ చిట్టాపూర్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 100 పైగా మహిళా ఉద్యోగినీలు హాజరైనారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారైనా గోపాల్ కృష్ణ , ఆర్గనైజర్ రాజ్ కుమార్ నృవనంది గణేష్ ,సందీప్,కే.యన్ డి మూర్తి,మల్లేష్ గౌడ్,సీనియర్ జర్నలిస్టు బి.ఆర్.నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిరుద్యోగ మహిళా మణులకు భోజన సౌకర్యాలు కలుగ జేయడం విశేషం.

## పరీక్షా కేంద్రం వద్ద ఆరోగ్య శిబిరం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ అర్హత పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం యాదమ్మ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి ప్రవేశ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు, అవసరమున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. అలాగే ఈ వైద్య శిబిరంలో విద్యార్థుల తల్లిదండ్రులకు బిపి షుగర్ కు సంబంధించిన వైద్య పరీక్షలను తమ తమ ప్రాంతాలలో చేయించుకోవాలని అవగాహన కల్పించినట్లు ఆమె చెప్పారు.

## అర్చరీ ఫెడరేషన్ మీటింగ్ లో ఈగ సంజీవ రెడ్డి

**సూర్య ఇందూర్**



ఢిల్లీ లో జరుగుతున్నా అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా సమావేశములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు అయినా ఈగ సంజీవరెడ్డి ఢిల్లీ లో జరిగిన కార్యవర్గ సమావేశములో పాల్గొన్నారు. ఈ సమావేశములో ఫెడరేషన్ అఫ్ ఇండియా అర్చరీ ప్రధాన కార్యదర్శి, ఢిల్లీ బీజేపీ అధ్యక్షులు వీరేంద్ర సచ్ దేవ్, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా, ఫెడరేషన్ అఫ్ ఇండియా కోశాధికారి డాక్టర్ జయిరీస్ పాల్, సహా కార్యదర్శి గుంగన్ అబ్రోల్, తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ పలు రాష్ట్ర లా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ చికెన్ మేళ

**- ఎగబడ్డ జనం**

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో వెన్కోబ్ చికెన్ ఆధ్వర్యంలో ఫ్రీ చికెన్ మేళ నిర్వహించగా జనం ఎగబడ్డారు. బర్డ్ ఫ్లూ కారణంగా గత కొంతకాలంగా చికెన్ తినడం మానేసిన జనం ఒక్కసారిగా ఫ్రీ చికెన్ మేళ అనగానే జనం ఎగబడ్డం గమనార్హం.200 కిలోల చికెన్,2 వేలు ఉడకబెట్టిన గుడ్లను మేళలో ఉచితంగా పంపిణీ చేశారు.